# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 309 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 20 -12 -2024 | వెల : .రూ. 5.00





## మార్చి 21 నుంచి పది పరీక్షలు

- ఏప్రిల్ 4 వరకు నిర్వహణ
- గ్రేడింగ్ విధానం రద్దు
- విద్యార్థులకు మార్కులతోనే మెమోలు
- టైంటేబుల్ విడుదల

**డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్**
రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం

-మిగతా 2 లో



## అమిత్ వ్యాఖ్యలపై రగడ

- దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు
- ఎన్డీఏలోనూ అసంతృప్తి
- ఇంతకీ నితీశ్, చంద్రబాబు దారెటు..!

**డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూఢిల్లీ**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి కేంద్రహోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అటు ఎన్డీఏలోనూ..ఇటు జనంలోనూ కలకలంరేపు తున్నాయి. మతవిభజన రాజకీయాలతో హిందూత్వ ఎజెండా అమలు చేస్తున్న బీజేపీకి అమిత్‌షా

-మిగతా 2 లో

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

### అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తాం
- బీఆర్ఎస్ అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందంటూ వ్యాఖ్య
- హరీశ్‌రావు కోరిక మేరకు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడి



**డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్**
ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆంటడర్లపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు కోరిక మేరకు, సభ్యులందరి ఆమోదంతో ఈ విచారణకు ఆదేశిస్తున్నట్టు ఆయన తెలిపారు. మంత్రివర్గంలో చర్చించి, విధి విధానాలను రూపొందిస్తా మని చెప్పారు. గురువారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ ఓఆర్ఆర్‌పై హరీశ్‌రావు

-మిగతా 2 లో



హెూంమంత్రి వ్యాఖ్యలపై

## మీ వైఖరేమిటి?

నితీష్, చంద్రబాబును ప్రశ్నిస్తూ కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై మీ వైఖరేమిటో చెప్పాలని బిజెపి మిత్రపక్షాలైన తెలుగుదేశం, జెడియు పార్టీలను ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సూటిగా ప్రశ్నించారు.

-మిగతా 2 లో



### సంక్రాంతి తర్వాత
## కొత్త రేషన్‌కార్డులు

- ఒకట్రెండు నెలల తర్వాత సన్నబియ్యం ఇస్తాం నగదు బదిలీ ప్రక్రియను మేం అమలు చేయం
- రేషన్‌డీలర్ల సమస్యల పరిష్కారం, ఇన్సూరెన్ సౌకర్యంపై పరిశీలిస్తున్నాం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్**
రాష్ట్రంలో అర్హులందరికీ సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులను ఇవ్వబోతున్నట్టు శాసనసభ సాక్షిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఒకట్రెండు నెలల తర్వాత రేషన్ కార్డులపై సన్నబియ్యాన్ని ఇస్తామని చెప్పారు. లబ్దిదారులకు నగదు

-మిగతా 2 లో

## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు హైకోర్టు ప్రశ్న

**హైదరాబాద్ డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు నాన్చుడి వైఖరిని ఎందుకు అనుసరిస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టించుకోవడం

-మిగతా 2 లో





### రాత్రి 11 గంటల వరకు
## కొనసాగిన అసెంబ్లీ

- మున్సిపాల్టీ సవరణ బిల్లు, పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం
- సభ శుక్రవారానికి వాయిదా
- నేడు భూ భారతిపై చర్చ

**హైదరాబాద్‌డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ రాష్ట్ర శాసనసభ గురువారం రాత్రి 11 గంటల వరకూ కొనసాగింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిపాదించిన మున్సిపాల్టీ సవరణ బిల్లు,

-మిగతా 2 లో

# కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై నాలుగు కేసులు
- ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ నమోదు
- ఐఏఎస్ అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిల పైనా
- ఏసీబీ కోర్టుకు ఎఫ్ఐఆర్ సమర్పించిన దర్యాప్తు అధికారులు

**హైదరాబాద్ డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి నాలుగు కేసులను నమోదు చేశారు. కేటీఆర్‌తో పాటు అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుత ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పైనా కేసులు నమోదయ్యాయి.

-మిగతా 2 లో



# మార్చి 21 నుంచి పది పరీక్షలు

(మొదటి తరువాయి)

సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం టైంటేబుల్‌ను విడుదల చేశారు. పదోతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ టైం టేబుల్ రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులకు వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు ఆరు పేపర్లకు ఏడు సబ్జెక్టులతో పరీక్షలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. గతంలో జనరల్ సైన్స్ పేరుతో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు ఒకేరోజు పరీక్ష నిర్వహించే వారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందనే అభిప్రాయం రావడంతో దాన్ని అధికారులు గ్రహించి ఆరు పేపర్లకు ఏడు పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు వేర్వేరు పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అయితే ఆ రెండు సబ్జెక్టులనూ ఒకే పేపర్‌గా పరిగణిస్తామని స్పష్టం చేశారు. పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రస్తుత విద్యాసంవత్సరంలో సంస్కరణలు చేపట్టిన విషయం తెలిసిందే. పదో తరగతి వార్షిక పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్‌ను ఇచ్చే విధానం అమల్లోకి రానుంది. అయితే ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున బుక్‌లెట్‌లను ఇస్తారు. 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రకటించింది. విద్యాసంవత్సరం మధ్యలో మార్పులు చేయడంపై వ్యతిరేకత రావడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం చేసింది. 20 ఇంటర్నల్ మార్కులుంటాయని తెలిపింది. దీంతో 80 మార్కులకే వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొంది. వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో వచ్చే విద్యాసంవత్సరంలో పదో తరగతి వార్షిక పరీక్షలు వంద మార్కులకు జరుగుతాయి. గ్రేడింగ్ విధానం రద్దు విషయంలో ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే గ్రేడింగ్ విధానం ఉండదు. పదో తరగతి విద్యార్థులకు మార్కులతోనే మెమోలు ఇస్తారు.

పదోతరగతి పరీక్షల టైంటేబుల్

(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు)

తేదీ సబ్జెక్టు

21.03.2025 ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్-ఎ)
(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1 (కాంపొజిట్ కోర్స్)
(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు)
ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-2 (కాంపొజిట్ కోర్స్)
(ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు)
22.03.2025 సెకండ్ లాంగ్వేజ్
(శనివారం)
24.03.2025 థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
(సోమవారం)
26.03.2025 మ్యాథమెటిక్స్
(బుధవారం)
28.03.2025 సైన్స్
(శుక్రవారం) (పార్ట్-1 ఫిజికల్ సైన్స్)
29.03.2025 సైన్స్
(శనివారం) (పార్ట్-2 బయలాజికల్ సైన్స్)
02.04.2025 సోషల్ స్టడీస్
(బుధవారం)
03.04.2025 ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్
(గురువారం) పేపర్-1 (సంస్కృతం, అరబిక్)
ఎస్ఎస్‌సి ఒకేషనల్ కోర్స్ (థియరీ)
(ఉదయం 9.30 నుంచి 11.30 వరకు)
04.04.2025 ఓఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్
(శుక్రవారం) పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

(మొదటి తరువాయి)

లేదని తప్పుపట్టింది. దీంతో ప్రజలు కోర్టులను ఆశ్రయిస్తున్నారని చెప్పింది. అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ఎందుకు రాజీ పడుతున్నారని ప్రశ్నించింది. టోలిచౌకిలో కూల్చివేతలపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జస్టిస్ పైన పేర్కొన్న విధంగా ప్రశ్నించారు. విచారణకు జీహెచ్ఎంసీ కమిషనర్ స్వయంగా హాజరయ్యారు. తాను, జీహెచ్ఎంసీ కేసును రాజీ చేసుకున్నామని పిటిషనర్ చెప్పడాన్ని తప్పుపట్టింది. ఈనెల 22లోగా జీహెచ్ఎంసీ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

**మోహన్‌బాబుకు లభించని ఊరట**

మంచు మోహన్‌బాబు, ఆయన కొడుకు మనోజ్ మధ్య వివాదంపై కవరేజీకి వెళ్లిన విలేకరిపై దాడి చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణ ఈ నెల 23న జరిగే వరకు ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న ఆయన లాయర్ వినతిని తిరస్కరించింది. ఇరుపక్షాల వాదనలు గురువారం పూర్తయ్యాయి. మోహన్‌బాబు దుబారు పారిపోయారని విలేకరి తరఫు లాయర్ చెప్పడంపై స్పందించిన హైకోర్టు, మోహన్‌బాబు ప్రయాణ వివరాలతో శుక్రవారం అఫిడవిట్ వేయాలని చెప్పింది.ట

**ఫోన్‌ట్యాపింగ్ నిందితుడి కేసులో వాదనలు**

ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు అదనపు రిటైర్డు ఎస్పీ ఎన్.భుజంగరావుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలనే పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇప్పటికే దర్యాప్తు పూర్తయినందున మధ్యంతర బెయిల్ ఉత్తర్వులను కొనసాగించాలని ఆయన లాయర్ కోరారు. అనారోగ్యంతో ఉన్నారని చెప్పారు. బెయిల్ ఇస్తే కేసుపై ప్రభావం పడుతుందని పోలీసుల వాదన. బెయిల్ ఇస్తే సాక్ష్యాధారాలు తారుమారు అవుతాయని చెప్పారు. శుక్రవారం వాదనలు జరగనున్నాయి.

# కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్

(మొదటి తరువాయి)

ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి ల పేర్లను చేర్చారు. అలాగే, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి భాగస్వాములైన దాదాపు నాలుగు కంపెనీల పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు.

**నాన్-బెయిలెబుల్ కేసులు నమోదు**

ప్రభుత్వానికి చెందిన రూ.55 కోట్లను ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణ కోసం ఏకపక్షంగా సదరు కంపెనీలకు విడుదల చేసి పైన నిందితులుగా పేర్కొనబడిన ముగ్గురు అవినీతికి పాల్పడినట్టు ఏసీబీ ఆరోపించింది. దీని ఆధారంగా ముగ్గురి పైనా అవినీతి నిరోధక చట్టంలోని 13(1), 13(2)తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 409, 120బి సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు. అయితే, ఈ కేసులన్నీ నాన్-బెయిలబుల్ కిందకే వస్తాయి.

**దర్యాప్తు కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్**

ఎఫ్ఐఆర్ నమోదు చేశాక దీనికి సంబంధించిన సమాచారాన్ని నాంపల్లిలోని ఏసీబీ కేసుల ప్రత్యేకకోర్టుకు అధికారులు అందజేశారు. నమోదు చేసిన కేసులకు సంబంధించిన సమాచారాన్ని కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు ఏసీబీ అధికారులు అందజేయనున్నారు. అనంతరం, దర్యాప్తు ప్రక్రియను ముందుకు సాగించనున్నారు. కాగా, ఈ కేసులో సమగ్రంగా దర్యాప్తు సాగించటానికి ఏసీబీలో దాదాపు 45 మందికి పైగా అధికారులు, సిబ్బందితో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ఆ విభాగం అధిపతి విజరుకుమార్ ఏర్పాటు చేశారు.

కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే.. : అరవింద్ కుమార్

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వాహణకు సంబంధించి అప్పటి పట్టణ, మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే హెచ్ఎండీఏకు సంబంధించిన రూ.54.88 కోట్లను సదరు నిర్వాహణ కంపెనీలకు బదిలీ చేసినట్టు అప్పటి హెచ్ఎండీఏ అధిపతి అరవింద్ కుమార్ గతంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పంపిన వివరణ నోటీసుకు సమాధానమిస్తూ వివరాలు పంపారు. ఈ డబ్బులను డాలర్ల రూపంలో మార్పిడి చేసి నిర్వాహణ కంపెనీలకు చెల్లించినట్టు వివరించారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో తనకు ఎలాంటి సంబంధమూ లేదని కూడా అరవింద్ కుమార్ ఆ సమయంలో సమాచారమిచ్చారు.

**నిబంధనలు పాటించకుండానే..**

విదేశీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌ను నిర్వహిస్తున్న విషయమై నిబంధనల ప్రకారం ఇటు గవర్నర్‌కు తెలపటం, అటు క్యాబినెట్ అనుమతిని తీసుకోవటం వంటి ప్రక్రియను పాటించకుండానే కేటీఆర్ సొంతంగా నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం ఇంత వరకు జరిపిన అంతర్గత పరిశీలనలో వెల్లడైంది. అలాగే, ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఫార్ములా-10 కార్ రేసింగ్‌కు సంబంధించి ప్రభుత్వానికి గానీ, ప్రయివేటు కంపెనీకి గానీ ఎలాంటి ఒప్పందమూ లేదు. అదేసమయంలో, గతేడాది అక్టోబర్ 9న ఎన్నికల కమిషన్ కోడ్ అమలులోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ నుంచి ఎలాంటి అనుమతిని కూడా తీసుకోలేదు. మరోవైపు, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ నిధులను అమెరికాకు చెందిన ఎఫ్ఈఓ అనే విదేశీ కంపెనీకి చెల్లిస్తున్న విషయమై రాష్ట్ర ఆర్థిక శాఖకు సమాచారమివ్వటం కానీ, అనుమతిని తీసుకోవటం కానీ చేయలేదు. అదేసమయంలో, విదేశీ కంపెనీకి ఇంత పెద్ద మొత్తాన్ని చెల్లిస్తున్న విషయమై ఆర్బీఐ నుంచి కూడా ఎలాంటి అనుమతిని పొందలేదని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# రాత్రి 11 గంటల వరకు కొనసాగిన అసెంబ్లీ

(మొదటి తరువాయి)

మరో మంత్రి సీతక్క ప్రతిపాదించిన పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మున్సిపాల్టీ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా దాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. పంచాయతీరాజ్ సవరణ బిల్లుల హైదరాబాద్ సమీపంలోని ఓ.ఆర్.ఆర్ పరిధిలో ఉన్న 51 గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాలకు దగ్గరగా ఉండి పట్టణ లక్షణాలను కలిగి ఉన్నాయి. ఈ పంచాయతీలను సమీప మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం చేయాలి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో పట్టణ ప్రాంత లక్షణాలు కలిగి ఉన్న 80 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లుగా మార్చాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు జరపడానికి డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశాం. దీనికి సంబంధించి పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేయాలి. రాష్ట్ర ఎన్నికల సంఘం, పంచాయతీ ట్రిబ్యునల్ సలహా మేరకు సవరణలను పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచాం. ఆ చట్టంలో షెడ్యూల్ 8 లోని 147 పంచాయితీలకు సంబంధించిన తప్పులను సవరించుటకు గాను కొన్ని సవరణలు ప్రతిపాదించాం%ౌ%'అని ప్రభుత్వం పేర్కొంది. ఈ సవరణ చట్టాన్ని ఆమోదించిన అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. భూ భారతిపై పూర్తి స్థాయిలో చర్చించేందుకు వీలుగా శుక్రవారం ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. దానిపై చర్చ అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడే అవకాశాలున్నాయి.

# అమిత్ వ్యాఖ్యలపై రగడ

(మొదటి తరువాయి)

నోటిదూల మింగుడుపడటంలేదు. గతంలో ఎన్నడూ మీడియా ముందుకు రాని కేంద్రహౌంమంత్రి అమ్మతోడు..అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడలేదని చెప్పుకోవటానికి నానా తంటాలు పడుతున్నారు. అనుహ్యంగా డిఫెన్స్‌లో పడిన బీజేపీ, మోడీ సర్కార్ ఏవిధంగా బయటపడాలో తెలియక నానా యాతనపడుతోంది.జమిలీ ఎన్నికలు మొదలుకుని..పార్లమెంట్‌లో పెట్టే ప్రతి అంశానికి మోడీ చేసేదంతా కరెక్టే అన్నట్టు జేడీయూ అధినేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్, టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు వంతపాడుతుంటారు. తాజాగా అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలపట్ల సైలెంట్‌గా ఉండటం బెటరన్న తీరులో వారి వ్యవహారశైలి కనిపిస్తోంది. మరోవైపు ఎన్డీఏలోని భాగస్వామి, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా అమిత్‌షా వ్యాఖ్యలు ఖండించక తప్పని పరిస్థితి. కానీ చంద్రబాబు, నితీష్‌లు మాత్రం నోరు మెదపట్లేదు.

**అంబేద్కరిస్టుల గుస్సా**

అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తిని అగౌరవపరిచేలా వ్యాఖ్యానించడానికి బీజేపీకి ఎంత ధైర్యమని దేశప్రజానీకం రోడ్లపైకి వచ్చి ఆందోళనలు..నిరసనలు చేపడుతోంది. అమిత్ వ్యాఖ్యలు లక్షలాది భారతీయుల మనోభావాలను గాయపరిచిన నేపథ్యంలో ఆయన తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి సమర్ధించుకోవటంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తన సోపత్‌దార్ అయిన అమిత్‌ను ప్రధాని మోడీ బహిరంగంగా సమర్ధించడం పుండు మీద కారం చల్లినట్టయింది.

## హెూంమంత్రి వ్యాఖ్యలపై
# మీ వైఖరేమిటి?

(మొదటి తరువాయి)

గురువారం నాడు ఆ రెండు పార్టీల అధినేతలైన చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్‌లకు ఆయన ఈ మేరకు ఒక లేఖ రాశారు. 'అంబేద్కర్ అంబేద్కర్ ఇప్పుడు ఈ మాట ఫ్యాషన్‌గా మారింది. దేవుడి పేరు తలచుకొని ఉంటే స్వర్గలోక ప్రాప్తి లభించేది ' అంటూ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేజ్రీవాల్ తీవ్రంగా ఖండించారు. 'పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన ప్రకటన యావద్దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది' అని కేజ్రీవాల్ ఆ లేఖలో తెలియజేశారు. అమిత్ షా వ్యాఖ్యలు రాజ్యాంగ నిర్మాతను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేద్కర్‌ను కొలంబియా యూనివర్సిటీ 'డాక్టర్ ఆఫ్ లాస్' డిగ్రీతో సత్కరించిందని, ఆయన రచించిన రాజ్యాంగం సమాజంలోని అట్టడుగువర్గాల ప్రజలకు ఇతరులతోపాటు సమానహక్కులు కల్పించింద న్నారు. అటువంటి మహనీయుణ్ణి అగౌరవపరిచేలా మాట్లాడతారా అని బిజెపిని నిలదీశారు. అమిత్ షా వ్యాఖ్యలు లక్షలాది భారతీయుల మనోభావాలను గాయపరిచాయని, తన ప్రకటనకు క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఆయన దానిని సమర్థించు కోజూడడం దారుణమని అన్నారు. అమిత్ షాను ప్రధాని మోడీ బాహాటంగా సమర్థించడం పుండు మీద కారం చల్లినట్లుగా ఉందన్నారు. 'అంబేద్కర్‌ను అభిమానించి ప్రేమించే వారు ఇంకెంత మాత్రం బిజెపిని సమర్థించబోరని ప్రజలు భావిస్తున్నారు. బాబాసాహెబ్ ఓ నాయకుడు మాత్రమే కాదు. భారత జాతి ఆత్మ. అంబేద్కర్‌పై బిజెపినేత చేసిన వ్యాఖ్యలపై మీరు తీవ్రంగా స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు' అనిలేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు.దన్నారు. 'అంబేద్కర్‌ను అభిమానించి ప్రేమించే వారు ఇంకెంత మాత్రం బిజెపిని సమర్థించబోరని ప్రజలు భావిస్తున్నారు. బాబాసాహెబ్ ఓ నాయకుడు మాత్రమే కాదు. భారత జాతి ఆత్మ. అంబేద్కర్‌పై బిజెపినేత చేసిన వ్యాఖ్యలపై మీరు తీవ్రంగా స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు' అనిలేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్

(మొదటి తరువాయి)

విచారణ కోరటం అభినందనీయమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జైకా నిధులతో ఓఆర్ఆర్‌ను నిర్మించారని గుర్తు చేశారు. దాన్ని బీఆర్ఎస్ సర్కారు అప్పనంగా టెండర్‌దారులకు అప్పగించిందని విమర్శించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్‌ను నిర్మించటంతోపాటు ఐటీ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. తద్వారా తమ పార్టీ నగరాన్ని విశ్వనగరంగా మార్చిందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలుగా కృష్ణా, గోదావరి జలాలను తరలించాలంటూ తమ పార్టీ నేత పీజేఆర్ ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. భాగ్యనగరానికి మెట్రో రైలును తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కానీ గత పాలకులు రూ.వేల కోట్ల విలువగల ఓఆర్ఆర్‌ను అప్పనంగా వేరే వారికి కట్టబెట్టారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమను ఓడించబోతున్నారని తెలిసే%ౌ% వారీ పని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పెద్దలు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. సిట్ విచారణకు సీఎం ఆదేశించటంపై హరీశ్‌రావు స్పందిస్తూ%ౌ%ఓఆర్ఆర్ టెండర్లపై తాను విచారణ కోరలేదన్నారు. అయినా దాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అయితే ముందు టెండర్లను రద్దు చేసి, ఆ తర్వాత విచారణ చేపట్టాలని సూచించారు.

# సంక్రాంతి తర్వాత కొత్త రేషన్‌కార్డులు

(మొదటి తరువాయి)

బదిలీ ప్రక్రియను అమలు చేయబోమని స్పష్టం చేశారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్‌కార్డులు, రేషన్‌డీలర్ల సమస్యపై సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. రేషన్ కార్డులపై 9 రకాల సరుకులు ఇవ్వాలని కోరారు. కల్తీని నియంత్రించాలనీ, రీసైక్లింగ్ ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థను రద్దు చేసి నగదు బదిలీ చేస్తారనే చర్చ నడుస్తున్నదనీ, అది వాస్తవమేనా అని ప్రశ్నించారు. నిరుపేద డీలర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. అందరికీ ఎప్పటిలోగా రేషన్‌కార్డులు ఇస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ..డీలర్లకు కమీషన్ పెంచాలని కోరారు. గన్నీ బ్యాగుల తూకం తీసేయకపోవడం, వాటికి తూట్లు పడి రవాణా సమయంలో పోవడం, తదితర కారణాలతో ప్రతిబస్తాలోనూ రెండు, మూడు కేజీల బియ్యం తక్కువ వస్తున్న అంశాన్ని లేవనెత్తారు. నేరుగా ప్రతి లబ్దిదారునికీ ఆరుకేజీల బ్యాగుల్లో బియ్యం ఇచ్చే ఆలోచన చేయాలని సూచించారు. రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న రూ.500 కోట్లు విడుదల చేయాలని కోరారు.

# అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



హైదరాబాద్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారు సంకటోనిపల్లి, చింతలపల్లి, మంగళపల్లి గ్రామాల్లో వృద్ధులకు దుప్పట్లు (రగ్గులు) పంచారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి శీతాకాలంలో దుప్పట్లు పంచడం జరుగుతుందని, ఈసారి గ్రామాలకు రావడం జరిగిందని తెలిపారు. అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. "విద్య, వైద్యం, టెక్నికల్ కోర్సులు మొదలైన ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, శ్రీనివాస్, రంజాన్, సంజీవ్ కుమార్, రవి, భగవాన్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి, నాగభూషణం, అశోక్ మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

విజయ్ రాథోడ్



ఆమనగల్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బడుగుబాలహీన వర్గాల పేదలకు కాంగ్రెస్ పాలనలోనే ఇందిరమ్మ ఇండ్లు అందుబాటులో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్ అన్నారు. విజయ్ రాథోడ్ మాట్లాడుతూ, "ఇల్లు లేని నిరుపేదలు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తు ఆధారంగా కార్యదర్శి ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుంది. ఇందిరమ్మ పథకం కింద పూర్తి సాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వినోద్, రవీందర్, తావుర్య, దేవల్లి, కవిత, హేమి, శారద తదితరులు పాల్గొన్నారు.


## అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన





హైదరాబాద్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మండిపడింది. అమిత్ షా వ్యాఖ్యలు అంబేద్కర్ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో, అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో షాద్ నగర్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు ప్రతిపక్షాల ఆగ్రహానికి కారణమయ్యాయి. "ఈ మధ్య అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషన్ అయింది. ప్రతిపక్షాలు తరచూ దేవుడి పేరు స్మరించి ఉంటే స్వర్గానికి చేరుకునేవారని," అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



కేశంపేట్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడలో అడ్వకేట్ వీరేందర్ రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, పసుల నర్సింహా యాదవ్, చేగు సుధాకర్, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

–అబార్షన్లు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



కొత్తూరు, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వ మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటి తిరుగుతూ అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించి, వారికి సూచనలు చేశారు. "రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?" అని ఆరా తీశారు. "ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలి. ఈ నెలాఖరులోగా ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలి. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నందున, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలి," అని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సందేహాలుంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. అనంతరం, పెంజర్ల గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు వస్తున్నారు, గ్రామంలోని గర్భిణిలకు సరైన మందులు, పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. "ప్రతి పదిహేను మంది మహిళల్లో ఒకరికి అబార్షన్ అవుతున్నందున, దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి," అని కలెక్టర్ ఆదేశించారు. 'అబార్షన్లు జరగకుండా తగిన వైద్యం అందించాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో అధిక మొత్తంలో ప్రసవాలు జరిగేలా చూడాలి," అని డాక్టర్, సిబ్బందికి సూచించారు. రోగులకు సరైన వైద్యం అందించడంలో డాక్టర్లు, సిబ్బంది విధులకు సరైన సమయానికి హాజరు కావాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలి," అని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

# వెల్దండలో మాల మహానాడు నాయకుల అరెస్టు



వెల్దండ, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలో ఈరోజు చలోమాల హాలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మాల మహానాడు నాయకులను ఉదయం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాలలు ఎన్నో ఉద్యమాలు చేశారు. "మాలల ఉద్యమాలలో నిజాయితీ ఉంటుంది. బిజెపి ఆలంబిస్తున్న రెండు నాలుకల ధోరణి మాల మాదిగ చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు," అని మాల మహానాడు నాయకులు జంగిల్ యాదగిరి హెచ్చరించారు. "వర్గీకరణ జరగాలంటే పార్లమెంట్ ద్వారా రాజ్యాంగ సవరణ చేయాలని 2004లో తీర్పు వచ్చింది. మాల మాదిగ సోదరుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదు," అని మాల మహానాడు నాయకులు హెచ్చరించారు. "మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తొందరపడి మాదిగలకు నేను రిజర్వేషన్ వర్గీకరణ చేపడతానని చెప్పడం మాలలను కించపరచడమే అవుతుంది. అందుకే మాల మహానాడు నాయకులు అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మాలలు మద్దతు ఇచ్చినందు వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మరచిపోతున్నారని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి," అని మాల మహానాడు హెచ్చరించారు. ఈరోజు అరెస్టు చేసినవారు జంగిలి నిరంజన్, జంగిల్ యాదగిరి, సిరిసనగండ్ల శీను, రవి శేఖర్, జంగిల్ ప్రసాద్, గోరేటి రాజు, తాండ్ర సంజీవ తదితరులు ఉన్నారు.

## జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం



ఆమనగల్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈనెల 10వ తారీకు నిర్వహించిన చూచి వ్రాయు పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం ఆమనగల్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బస్టాండ్ హై స్కూల్‌లో నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు దాతలచే నగదు బహుమతులు మరియు మెమెంటోస్ అందించారు. మొదటి బహుమతిగా ప్రతి తరగతికి రూ. 3000, రెండవ బహుమతిగా రూ. 2000, మూడో బహుమతిగా రూ. 1000, ప్రోత్సాహ బహుమతిగా రూ. 500 ఇవ్వడం జరిగింది. నగదు దాతలు వెంకటేశ్వర థియేటర్ భారతమ్మ, వాసవి ఎడ్యుకేషన్ సొసైటీ వారు, ప్రవీణ్ మెడికల్ హాల్ ప్రవీణ్, గుత్తి మురారి ఆయిల్ మర్చంట్, హైమావతి రిటైర్డ్ టీచర్, మదనమోహన్ టీచర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భోజన సదుపాయం చేసిన తల్లోజు వెంకటయ్య, ఫౌండేషన్ అధ్యక్షులు జూలూరు రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి కాడిగే సత్యం, రంగారావు, గౌరవ అధ్యక్షులు కే సత్యనారాయణ, డాక్టర్ బి శ్రీనివాస్, బిక్కుమల్ల నరసింహ, కోట రామకృష్ణతోపాటు ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు టిడిపిలోనే ఉంటా..

- టీడీపీ సీనియర్ నాయకులు గిరీమోని హన్మంతు

–టిడిపి డిజిటల్ సభ్యత్వం చేయించిన పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు



షాద్ నగర్,19 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
నా ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తగా ఉంటానంటూ షాద్ నగర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిరిమోని హనుమంతు తెలిపారు. గురువారం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు స్థానిక సీనియర్ నేత గిరిమోని హనుమంతుతో పార్టీ డిజిటల్ సభ్యత్వాన్ని చేయించారు. ఈ సందర్భంగా గిరిముని హనుమంతు మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తగా ఉంటానంటూ స్పష్టం చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలు నేటికీ ఉన్నారని చెప్పడానికి హనుమంతు ఒక నిదర్శనమని అన్నారు. రాముడికి అండగా హనుమంతుడు ఉన్నట్టు తెలుగుదేశం పార్టీకి అండగా హనుమంతులాంటి కార్యకర్తలు శ్రీరామరక్షగా ఉంటారని బకలీ నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యా కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ





యాచారం, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
యాచారం మండలం పరిధిలోని నక్కర్తా మేడిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావం మానవాళి పురోగమనానికి తోడ్పడుతుంది..

-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా
-అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన రావిచెడు గ్రామం



కడ్తాల్ ,19 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భక్తి భావం మానవాళి పురోగమనానికి, శాంతి స్థాపనకు దోహదపడుతుందని ప్రజలు భక్తి, దైవ మార్గంలో ముందుకు సాగాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డిలు అన్నారు. గురువారం రావిచెడు గ్రామంలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన ఇరుముడి మహా పడిపూజ లో ఆయన గంప వెంకటేష్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. వెంకటేష్ (గురు స్వామి) ముకుంద (గురు స్వాములు) ప్రత్యేక ఇరుముడి పూజలు నిర్వహించారు. ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములను గంప వెంకటేష్ గుప్తా సన్మానం సన్మానం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. భక్తి మార్గం సమాజశాంతికి దోహదపడుతుందని అన్నారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు 41వ రోజుల పాటు నిష్ఠతో భక్తిశ్రద్ధలతో అయ్యప్పను పూజించుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ ఇరుముడి మహా పడి పూజలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, గ్రామ బీఆర్ఎస్ ఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ వార్డు సభ్యులు పవన్, మల్లేష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బాలకృష్ణ, శ్రీశైలం, నరేందర్ రెడ్డి, బొప్పిడి శివ, జాంగిర్ అలీ, హన్మా నాయక్, అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ సాయికుమార్, రాములు, రాజు, రవి, రమేష్, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి


-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి




వనపర్తి,19 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని, వనపర్తిలోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్ లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మిదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు. ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు. జిల్లాలో విద్యా వికాసానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు. అనంతరం క్రీడల్లో మొదటి, రెండవ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్ లు బహుకరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి. కిరణ్, డి.పి ఆర్. ఒ సీతారాం, వ్యాయామ ఉపాద్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలనమీద పట్టు లేదు

-రైతుమీద ద్యాస లేదు
-మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి



వనపర్తి,19 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
వనపర్తి జిల్లా కేంద్రం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీపై మీడియా సమావేశం గురువారం నిర్వహించారు మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాట్లాడుతూఈ ప్రభుత్వని కి పాలనపై పట్టు లేదని రైతులపై ధ్యాస అసలు లేదని మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారనిఆయన అన్నారు. రైతు రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఏ నియోజకవర్గానికి వెళ్ళిన రైతు రుణమాఫీ విషయంలో ఎవరైనా రైతులు రుణం తీసుకొని వారు ఉంటే కచ్చితంగా మేము రైతు రుణమాఫీ మొదటి ప్రాధాన్యతగా మాఫీ చేస్తామని రైతులను నమ్మించి పెద్ద ఎత్తున ఓట్లు వేయించుకోవడం జరిగింది అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా ఈ నియోజకవర్గానికి వెళితే అక్కడ ఉన్న దేవుళ్ళ మీద ఓట్లు వేసి కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రైతులను ప్రభుత్వం వచ్చి కొన్ని రోజులే అయింది అని ప్రజలను నమ్మించి కోట్లు వేయించుకున్నారు తర్వాత రుణమాఫీ గురించి మర్చిపోయి వాళ్ళ రుణమాఫీ చేయడానికి వాళ్ళ ఎంచుకున్న ప్రక్రియనే తప్పు వనపర్తి నియోజకవర్గం లో రైతుబంధు తీసుకున్నా రైతులు దాదాపు 90 వేల మంది ఉన్నారు 90000 మంది రైతులకు రైతుబంధు మొత్తం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని సీజన్లో కలిపి 907 కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో చెల్లించడం జరిగింది. దాదాపు 93 వేల మంది రైతులకు రైతుబంధు వస్తుంటే దాంట్లో కనీసం 80శాతం మంది అయినా బ్యాంకులో కెళ్ళి రుణాలు తీసుకుంటారు అంటే దాదాపు 72,000 మంది రైతులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు అర్హులను ఏ విధంగా ఎంపిక చేసి దానిలో భాగంగా చేసింద్రు ఆ విధానమే తప్పు ఆ రైతుబంధు తీసుకున్న ప్రతి రైతు రుణం తీసుకుంటారు కొంతమంది అనివార్య కారణాలవల్ల 20 శాతం మంది రుణాలు తీసుకోకపోయినా దాదాపు 70000 మంది రైతులు రుణాలు తీసుకున్నా రైతులు ఉంటారు నియోజకవర్గంలో మొత్తం రుణమాఫీ కింద అర్హులను ప్రభుత్వం సెలెక్ట్ చేసింది 43, 601 మందిని సెలెక్ట్ చేశారు మిగతా సగం మంది ఏమైపోయింద్రు ఎక్కడ ఉన్నారని ఏ ముఖ్యమంత్రి మంత్రి చెప్పడని అదేవిధంగా లక్షలోపు ఉన్నవాళ్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు అర్హులైన రైతులు 30,136మంది రైతులు ఉన్నట్లుగా గుర్తించారు ఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు 20307 మందికి రుణమాఫీ జరిగింది ఇంకా 9829 మంది ఇంకా మిగిలి ఉన్నారు వనపర్తి నియోజకవర్గం లో మొత్తం 43601 మంది ఉంటే 28 406 మందికి రుణమాఫీ అయింది ఇంకా 15 వేల195 మందికి రుణమాఫీ కాలేదు పాలకులు మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని పాలకులకు పాలన మీద పట్టు లేదని ఎద్దేవా చేశారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ తోపాటు మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులుఉన్నారు.

# చారకొండలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించిన కలెక్టర్



చారకొండ, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. కలెక్టర్ జూపల్లి గ్రామంలో సాకీలా చాంద్ పాషా, సోను ఇండ్లను పరిశీలించి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చారకొండ మండలం ఎమ్మార్వో సునీత, ఎండిఓ ఎంపీ ఓ వెంకటేష్, పంచాయతీ సెక్రటరీ శ్రావణ్, సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ రాముల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నిరసన




కల్వకుర్తి, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి పార్లమెంటులో చేసిన అవహేళన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “అమిత్ షా తన పదవికి వెంటనే రాజీనామా చేసి, దళితులకు బహుజనులకు క్షమాపణ చెప్పాలి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై పదవిని అనుభవిస్తున్న అమిత్ షా వెంటనే పదవి నుండి తొలగిపోవాలి. అంబేద్కర్ గారి అవమానించడం సిగ్గుచేటు,” అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆమనగల్ మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆమనగల్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆమనగల్ మండలంలో ఆకుతోటపల్లి, పోలేపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఈనెల 21న విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆకుతోటపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించగలరు అని ఆమనగల్ విద్యుత్ శాఖ ఏ.ఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడీ తనిఖీ చేసిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





కొత్తూరు, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గురువారం కొత్తూరు మండలంలోని పెంజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలు, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పదవ తరగతి సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ, “పదవ తరగతి విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం వహించకూడదు. భయంతో పరీక్షలు రాయవద్దు. ఆత్మవిశ్వాసంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి,” అని తెలిపారు. “కృషి, పట్టుదలతో పరీక్షలు రాసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. పాఠశాలకు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా హాజరై కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదు. అందుకే బాగా చదివి పదవ తరగతిలో అధిక ఉత్తీర్ణత శాతం సాధించాలి,” అని అన్నారు. అనంతరం, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రమును సందర్శించి, పిల్లల పేర్లు, వారు వేసే డ్రాయింగ్లు అడిగి తెలుసుకున్నారు. “పిల్లలకు, గర్భిణీలకు రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం అందించాలి,” అని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.

# ఎయిడెడ్ టీచర్ల నవంబర్ నెల వేతనాలు వెంటనే విడుదల చేయాలి!


## –టిపిటిఎఫ్ డిమాండ్...




హైదరాబాద్, డిసెంబర్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఏయిడెడ్ టీచర్ల నవంబర్ నెల వేతనాలు నేటి వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రతి నేల ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని అనేక సమావేశాలలో చెబుతూ వస్తున్నారు. కానీ ఏడెడ్ టీచర్ల వేతనాలు ప్రతి నెల ఎదురు చూసే విధంగా 10వ రోజు తర్వాతనే విడుదల చేస్తున్నారు. ఏయిడెడ్ పాఠశాలల మెజార్టీ టీచర్లు డిసెంబర్ లో క్రిస్మస్ పండుగ జరుపుకుంటారు. టీచర్లు జీతాలు రాక గృహాలు, ఎడ్యుకేషనల్ లోన్లు పర్సనల్ లోన్లు,చెల్లించలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. టిపిటిఎఫ్ పక్షాన ఐడెడ్ టీచర్ల నవంబర్ నెల వేతనాలు చెల్లించాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు కు రాతపూర్వకంగా ,మెయిల్ ద్వారా, వాట్సాప్ ద్వారా అనేకమార్లు ప్రాతిపదిక చేసినప్పటికీ జీతాలు విడుదల చేయుటలో జాప్యం చూపిస్తున్నారు. పండుగలు, ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఎయిడెడ్ టీచర్ల నవంబర్ నెల వేతనాలను వెంటనే విడుదల చేయించారు, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. లేదంటే ఎయిడెడ్ టీచర్లు ఆందోళన బాట పట్టవలసి వస్తుందని చెప్పారు.

# నిండు లోక్ సభలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని చులకనగా మాట్లాడిన హోంమంత్రి అమిత్ షా దళిత సమాజానికి నిండు క్షమాపణ చెప్పాలి

## మాదిగ మేధావుల ఫోరం తీవ్ర ఖండన...



హైదరాబాద్, డిసెంబర్ 19,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని చులకనగా కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి. లోక్ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీ ని ఉద్దేశించి మాట్లాడుతూ ఊరికే అనే అంబేద్కర్ పేరు కన్న ఏడుసార్లు దేవుని పేరు అనుకోండి స్వర్గానికి వెళ్తారని నిండు పార్లమెంటులో అంబేద్కర్ ని అవమానించిన విధానం చులకనగా మాట్లాడినట్లు భారతదేశం మరియు బహుజనుల మనోభావాలు దెబ్బతిన్నట్టుగా జరిగింది. కాబట్టి అమిత్ షా భారతదేశ ప్రజలకు బహుజన సమాజానికి క్షమాపణ చెప్పాలి. పార్లమెంటులో ఇలాంటి చులకన భావంతో మాట్లాడడాన్ని మాదిగ మేధావుల ఫోరం తీవ్రంగా ఖండిస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమైన వ్యక్తి ఇలా మాట్లాడడం చాలా దురదృష్టకరం. మాదిగ మేధావుల ఫోరం తీవ్రంగా ఖండిస్తుంది అని ప్రెసిడెంట్ డాక్టర్ ఆరెపల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ కాసిం, వైస్ ప్రెసిడెంట్ సాయిబాబా, జే.నర్సింగరావు, బి.నర్సయ్య మరియు మీడియా అధికార ప్రతినిధి మొలుగు రాజు, పల్లెల వీరస్వామి, డాక్టర్ చీమ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.

# నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 19 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఇబ్రహీపట్నం డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలు, సూచనలు తెలుసుకోవడానికి శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు . డిపో పరది లోని ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలుపవచ్చని ... సలహాలు , సూచనలు కూడా ఇవ్వొచని ఆయన చెప్పారు . 9959226141 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడవచ్చా అని తెలిపారు.

# వెల్దండలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన





వెల్దండ, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) వెల్దండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు ఆదర్శ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సైబర్ నేరాల హెచ్చరిక గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై కురుమూర్తి, పోలీస్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ, "సైబర్ నేరాలను నివారించడమే వెల్దండ పోలీసుల లక్ష్యం. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేరాలకు పాల్పడటం సైబర్ నేరాలు. కంప్యూటర్ ద్వారా మోసాలు, ఇంటర్నెట్ ఆధారంగా వ్యక్తిగత, ఆర్థిక భద్రత నేరాలు సైబర్ నేరాలుగా పరిగణిస్తారు. పైరసీని భగ్నం చేయడమే పోలీసు లక్ష్యం," అని వివరించారు. 'ప్రతి విద్యార్థి అపరిచిత వ్యక్తుల వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను చూసినా, అనుమానాస్పద ఫోన్లు వచ్చినా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి," అని ఎస్సై కురుమూర్తి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, స్కూల్ టీచర్లు, కానిస్టేబుళ్లు రాఘవేందర్, పర్వతాలు, జ్యోతి, హోంగార్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అమిత్ షా చేసిన అనుచిత వాఖ్యలపై వి.హన్మంతు రావు నిరసన ...





హైదరాబాద్, డిసెంబర్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్): పార్లమెంట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వాఖ్యలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన మాజీ పార్లమెంటు సభ్యులు వి.హన్మంతు రావు మరియు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉన్నారు. రోడ్డుకు అడ్డంగా పడుకొని నిరసన తెలిపారు. అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి ముసిరాబాద్ పోలీసుస్టేషన్ కి తరలించార్ను.

# పోరాటం ఫలించింది.. న్యాయం గెలిచింది

## – డీకే అరుణ



లగచర్ల, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) లగచర్ల రైతులకు ఎట్టకేలకు బెయిల్ మంజూరు కావడం హర్షణీయమని డీకే అరుణ అన్నారు. 38 రోజుల తర్వాత 24 మంది రైతులకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా న్యాయమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "ఇది లగచర్ల రైతుల విజయం. రేవంత్ సర్కార్‌కు ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకం పెరిగింది," అని డీకే అరుణ అన్నారు. "పార్లమెంట్ సమావేశాల తర్వాత లగచర్లలో పర్యటిస్తాను, బాధితులను కలుస్తాను. ఇప్పటికైనా అమాయక రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి. నా నియోజకవర్గ రైతులకు అన్యాయం చేస్తానంటే చూస్తూ ఊరుకోను. రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటా," అని ఆమె పేర్కొన్నారు.

# సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి



రంగారెడ్డి, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) రంగారెడ్డి జిల్లా సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయం తీసుకునేలా నివేదిక పంపాలని వారు విజ్ఞప్తి చేశారు. "జిల్లాలోని సర్వ శిక్షా ఉద్యోగులు గత కొన్ని రోజులుగా వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగుల డిమాండ్లకు పరిష్కారం చూపించి, వారి హక్కులను పరిరక్షించడానికి తగు చర్యలు తీసుకోవాలి," అని జేఏసీ కోశాధికారి మరియు జిల్లా ఎంఐఎస్ యూనియన్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. "ఉద్యోగుల బాధలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాము," అని వారు అన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి


## కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, కృష్ణ యాదవ్



ఆమనగల్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బూత్ కమిటీల ఇంచార్జ్, కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, 2వార్డు కౌన్సిలర్ దుడ్డు కృష్ణ యాదవ్ కోరారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగరెడ్డిపల్లి గ్రామం 196 బూత్ కమిటీ అధ్యక్షుడిగా దుడ్డు పాపయ్య, యూత్ అధ్యక్షుడిగా కడారి వీరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి, నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, "వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బీజేపీ గెలుచుకునేలా బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డు యాదయ్య, కుమ్మరి పాండయ్య, దుడ్డు నారాయణ, ఉప్పుల అల్లాజీ, సత్తు బజార్, కడారి బజార్, కుమ్మరి భాస్కర్, కవాలి రమేష్, జంతుక అల్లయ, జంతుక రమేష్, మది చందు, కటిక అల్లయ్య, పల్లె నరసింహ, మల్లేష్, పర్వతాలు, హరిదాసు, శ్రీశైలం, అల్లాజి, మహేందర్, కృష్ణ, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

## – ఎంపీ రఘునందన్ రావు



న్యూఢిల్లీ, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) రాహుల్ గాంధీ వ్యవహార శైలి పై స్పీకర్ కు, పోలీసులకు పిర్యాదు చేస్తామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. అంబేద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాల నిరసిస్తూ ఎన్డిఏ ఎంపీలు శాంతియుతంగా పార్లమెంట్ లో నిరసన తెలిపారు. "ఒక చేతిలో రాజ్యాంగం పట్టుకుని, పక్కన దౌర్జన్యం చేసే వాళ్లను పెట్టుకొని సీనియర్లను, మహిళలను కూడా గౌరవించకుండా రాహుల్ వ్యవహరించారు. మాజీ మంత్రి ఎంపి సారంగికి గాయాలకు కారణమైన రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి," అని రఘునందన్ రావు పేర్కొన్నారు. "కాంగ్రెస్ అంబేద్కర్ కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుంది. రెండుసార్లు అంబేద్కర్ ని ఓడించిన పార్టీ కాంగ్రెస్. ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ నీ ఓడించడమే కాకుండా, తమ కుటుంబానికి భారతరత్న ఇచ్చుకున్న కాంగ్రెస్. ఈ దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు మాత్రం భారతరత్న ఇవ్వలేదు," అని ఆయన అన్నారు. "ఓట్ల కోసం బిఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారు. అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను పంచ తీర్థ్ గా బిజెపి సర్కార్ అభివృద్ధి చేసింది. అంబేద్కర్ కు చేసిన అవమానాలను దేశం ముందు పెడితే తట్టుకోలేక కాంగ్రెస్ నేతలు సంయమనం కోల్పోతున్నారు," అని ఆయన పేర్కొన్నారు. "రాహుల్ ను సభలోకి పోవద్దని చెప్పలేదు. మహిళల చాతీ పై చేతులు వేసి దాడి చేశారు. పార్లమెంట్ లో జరిగిన దాడికి నేను ప్రత్యక్ష సాక్షిని," అని రఘునందన్ రావు తెలిపారు.

# రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సార్వభౌమత్వం కోల్పోయింది



**హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా దేశమైన జర్మనీ సార్వభౌమత్వాన్ని కోల్పోయిందని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎద్దేవా చేశారు. వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడుతూ రష్యా యుద్ధంలో సాధించిన విజయాలను దాని ఆర్థిక వ్యవస్థే నిర్ణయిస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా జీడీపీ వృద్ధి రేటు ఈ ఏడాది 4శాతంగా అంచనా వేయడంతో.. ఇన్నాళ్లూ దేశాన్ని ఆర్థికంగా అణచి వేయాలని విదేశీ శక్తులు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని ఆయన వెల్లడించారు. దేశంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టి కేవలం 2.3శాతానికి చేరిందని చెప్పారు. చాలా పరిశ్రమలు బలమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐరోపాలో కొనుగోలు శక్తిలో రష్యా ప్రథమ స్థానంలో ఉందని పలు అంతర్జాతీయంగా పలు ప్రముఖ ఆర్థిక సంస్థలు వెల్లడించాయన్నారు. ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలు నిద్రాణ దశలో ఉన్నాయని సంతృప్తి పడకూడదని.. మిగిలిన దేశాలు ముందడుగు వేస్తున్నాయన్నారు. దేశభక్తి అనేది గుండెల్లో ఉండాలని పుతిన్ పేర్కొన్నారు. రెండోవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సార్వభౌమాధికారాన్ని కోల్పోయిందని వ్యాఖ్యానించారు. రష్యా సైనికులు రోజుకు ఒక చదరపు కిలోమీటరు చొప్పున ఉక్రెయిన్ భూభాగాన్ని విముక్తి చేస్తున్నారని వెల్లడించారు. కర్స్క్ ప్రాంతంలో కీవ్ దళాలను తరిమి కొడుతున్నారని వ్యాఖ్యానించారు

# సభను తప్పుదోవ పట్టించలేదు

**- డీపీఆర్ ఉందని ప్రపంచబ్యాంకుకు చెప్పలేదు :మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**హైదరాబాద్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మూసీ పునరుజ్జీవన పథకానికి సంబంధించి ప్రపంచ బ్యాంకుకు డీపీఆర్ ఉందని చెప్పినట్టు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొట్టిపారేశారు. గురువారం శాసనమండలిలో బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై ఆయన వివరణ ఇచ్చారు. తాము సమర్పించిన ప్రిలిమినరీ ప్రాజెక్టు రిపోర్ట్ (పీపీఆర్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ ఎఫైర్స్ వద్దనే ఉందనీ, ఇంకా ప్రపంచ బ్యాంకు వద్దకు పోలేదని స్పష్టం చేశారు. కన్సల్టెన్సీ ఇచ్చే దాని ఆధారంగా డీపీఆర్ ఉంటుందన్నారు. డీపీఆర్ వచ్చాక సభ ముందు ఉంచుతామని తెలిపారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పీపీఆర్ లో డీపీఆర్ ఉందా అని అడిగినా కాలమ్‌లో అవును అని పేర్కొన్నారని ఆరోపించారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అది డిటెయిల్డ్ ఇంజినీరింగ్ డిజైన్ ఉందా అన్న దానికి అవును అని పేర్కొన్నట్టు వివరించారు. సభను తప్పుదోవ పట్టించే ఉద్దేశం లేదని తెలిపారు. సభ్యులు భానుప్రసాద్ మాట్లాడుతూ పదేండ్లలో ఒక మంత్రి ప్రివిలేజ్ మోషన్ ఎదుర్కొనడం మొదటిసారని తెలిపారు. కవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఒకలా, ప్రపంచ బ్యాంకు మరోలా, సభకు ఇంకో ఇలా తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# రూపాయి చారిత్రాత్మక పతనం

**- డాలర్ ఏ 85 మోడీ హామీలు బొక్కబోర్లా**
**- ఆర్థిక వ్యవస్థకు సవాళ్లే..**
**- 2014లో 60లోపే..**




**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూఢిల్లీ :** తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువను పడిపోనివ్వబోమని.. అమాంతం పెంచుతామని..రూపాయి కరెన్సీల కోసం విదేశాలు లైన్ కట్టాలని నరేంద్ర మోడీ 2013లో చేసిన ప్రచార ఆర్భాటాలు బొక్కబోర్లా పడ్డాయని మరోసారి నిరూపణ అయ్యింది. రూపాయి చరిత్రలోనే అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడమే ఇందుకు నిదర్శనం. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 85.08కి దిగజారింది. రూపాయి విలువ 85 ఎగువకు పడిపోవడం భారత చరిత్రలోనే తొలిసారి. ఇంటర్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో ఉదయం 85 వద్ద ప్రారంభమైంది. ఇంతక్రితం సెషన్‌లోనూ 3 పైసలు కోల్పోయి 84.94 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో అయితే రూపాయి విలువ అత్యంత పేలవంగా నమోదయ్యింది. ఈ ఒక్క నెలలోనే 0.5 శాతం విలువ కోల్పోయింది. అక్టోబర్ ముగింపు నాటికి రూపాయి విలువ 82.71గా ఉంది. గత కొన్ని రోజులుగా రూపాయి విలువ ఏ మాత్రం పుంజుకోకపోవడంతో ఆర్బీఐ వద్ద ఉన్న విదేశీ మారకం నిల్వలు భారీగా కరిగిపోతున్నాయి. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు 2014లో డాలర్‌తో రూపాయి విలువ 60లోపే ఉంది. అప్పటి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రూపాయి బలోపేతానికి మోడీ చేసిన ప్రగల్భాలకు ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. రూపాయి నష్టాన్ని అరికట్టలేకపోతున్నారని స్పష్టమవుతోంది.

**మరింత పడొచ్చు..**
ఇటీవల అమెరికా ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత డాలర్ విలువ మరింత పెరగడం, భారత మార్కెట్ల నుంచి భారీగా విదేశీ పోర్ట్‌ఫోలియో నిధులు తరలిపోవడంతో గడిచిన ఎనిమిది నెలల్లో ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి విలువ పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించడంతో డాలర్‌కు మరింత విలువ పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనమూ రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. దిగుమతులు పెరగడం, ఎగుమతులు తగ్గడంతో రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు, మందగించిన భారత జిడిపి తదితర ప్రతికూలాంశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ పడిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. రూపాయి మారకం తీరు ఇంకా ఒత్తిడిలోనే ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిరంతర భౌగోళిక అనిశ్చితులు, దేశీయ సవాళ్లతో రూపాయి మరింత బలహీనతను చూడవచ్చని భావిస్తున్నారు. అదే జరిగితే భారత దిగుమతులు మరింత భారం కానున్నాయి. దిగుమతి ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. ప్రభుత్వ రుణ, వడ్డీ చెల్లింపులు మరింత భారం అవుతాయి. ఈ పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాళ్లను సృష్టించనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్

**- వెటరన్ కమాండర్‌తో సహా**
**- ఐదుగురు ఉగ్రవాదులు మృతి**
**- ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలు**



**శ్రీనగర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో కమాండర్ ఫరూక్ అహ్మద్ భట్‌తో సహా ఐదుగురు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు మృతి చెందారు. మరో ఇద్దరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లాలోని ఖాదర్ ప్రాంతంలో తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే ఖచ్చితమైన సమాచారంతో అక్కడకు చేరుకున్న భద్రతా సిబ్బంది ముందుగా వారిని లొంగిపొమ్మని కోరారని, అయినా వారు కాల్పులు ప్రారంభించడంతో ఈ ఎన్‌కౌంటర్ ఘటన జరిగిందని చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డ సైనికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. కాగా, భట్ మృతిని భారీ విజయంగా భద్రతా సిబ్బంది పేర్కొంటున్నారు. దక్షిణ కాశ్మీర్‌లో ప్రముఖ హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్‌గా ఫరూక్ అహ్మద్ భట్ అలియాస్ నాలీకి పేరు ఉంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించడంలో భట్ కీలక పాత్ర పోషించాడని చెబుతున్నారు. 2015 నుంచి ఫరూక్ చురుగ్గా ఉంటున్నాడని, యువకులను ఉగ్రవాదం వైపు మళ్లించడంతో కీలక పాత్ర పోషిస్తున్నాడని ఆర్మీ 2 సెక్టార్ రాష్ట్రీయ రైఫిల్స్ కమాండర్ బ్రిగేడియర్ అనిరుధ్ చౌహాన్ తెలిపారు. భట్‌పై 37 ఎఫ్ఐఆర్‌లు నమోదై ఉన్నాయని తెలిపారు. గురువారం ఎన్‌కౌంటర్‌లో భట్‌తో పాటు ఉగ్రవాదులు ఇర్ఫాన్ లోన్, ఆదిల్ హుస్సేన్, ముస్తాక్ ఇటూ, యాసిర్ జావేద్ మరణించినట్లు తెలిపారు. వీరంతా కుల్గాం జిల్లాకు చెందినవారే. అలాగే ఎన్‌కౌంటర్ స్థలం నుంచి ఐదు ఏకె-47 రైఫిళ్లు, రెండు గ్రెనేడ్లు, 20 మ్యాగజైన్లు, మందుగుండు సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# స్వామి అగ్నివేశ్ చేంజ్ మేకర్ అవార్డు అందుకున్న వి.బి.జి. రాజు

**హైదరాబాద్, డిసెంబరు 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఆర్యవైశ్య కమ్యూనిటీకి చెందిన దిగ్గజ వ్యాపారవేత్త వి.బి.జి. రాజు స్వామి అగ్నివేశ్ చేంజ్ మేకర్ 2024 అవార్డు అందుకున్నారు. ప్రజాస్వామ్య సంఘం ఆయన కృషిని గుర్తించి ఈ అవార్డును అందజేసింది. “ఈ అవార్డు అంకితభావం మరియు కష్టపడి పనిచేయడం వల్ల సాధించిన విజయానికి నిదర్శనంగా నిలుస్తుంది,” అని వి.బి.జి. రాజు అన్నారు. “ఈ క్షణాన్ని సహ అవార్డు గ్రహీతలు రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ, ఐశ్వర్య రాజేష్ మరియు కరీంనగర్ కలెక్టర్ ప్రమీల సత్పతి ఐఏఎస్ తో పంచుకోవడం ఆనందంగా ఉంది,” అని తెలిపారు. “మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది,” అని వి.బి.జి. రాజు పేర్కొన్నారు.

# ఫారెస్టు, రెవెన్యూ సరిహద్దుల సమస్యలను పరిష్కరిస్తాం

**- 30 నుంచి 35 నియోజకవర్గాల్లో సమస్య : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) -హైదరాబాద్**
రాష్ట్రంలో భూముల సరిహద్దుల సమస్యను పరిష్కరించేందుకు సరిపడ సర్వేయర్లు లేరనీ, మండలానికి అవసరాన్ని బట్టి ఒకరిద్దరు సర్వేయర్లను నియమిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. శాసనసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రెవెన్యూ, ఫారెస్టు శాఖల మధ్య సరిహద్దుల సమస్య, పోడు భూముల సమస్య 30 నుంచి 35 నియోజకవర్గాల్లో ఉందని మంత్రి చెప్పారు. పోడుభూముల సమస్యను పరిష్కరించేం దుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అయితే, సభ్యులు లెటర్‌హెడ్‌మీద రాసి ఇస్తే వాటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. రాష్ట్రంలో 892 సర్వేయర్లకు గానూ కేవలం 242 మాత్రమే ఉన్నారని చెప్పారు. వీలైనంత త్వరలో సర్వేయర్లను నియమిస్తామన్నారు. ధరణి సమస్యల విషయంలో సభ్యులు చెప్పినవన్నీ నగ సత్యాలేనన్నారు. ధరణిని ప్రక్షాళన చేసేందుకే భూ భారతిని తీసుకొస్తున్నామని చెప్పారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దుతామన్నారు. ఓఆర్‌సీలను పరిష్కరిస్తామనీ, బోగస్ వాటిని నిర్మోహమాటంగా తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల రక్షణకు కృషిచేస్తామని హామీనిచ్చారు.

**మాయల ఫకీర్ ఆడించినట్టు ధరణి ఆడింది**

**హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలి : పాయల్ శంకర్**
మాయల ఫకీర్ ఆడించినట్టు ధరణి ఆడిందని కేసీఆర్‌నుద్దేశించి బీజేపీ సభ్యులు పాయల్ శంకర్ వ్యాఖ్యానించారు. రైతులు తమ సొంత భూమిని కూడా అమ్ముకోలేని పరిస్థితిని గత ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. నిషేధిత జాబితాలో చాలామంది రైతుల భూములను పెట్టిందన్నారు. ఓ ఎమ్మార్వో వందల కోట్ల ఆస్తులు సంపాదించుకుని పట్టుబడ్డారని గుర్తుచేశారు. అనేక లిటికేషన్లు పెట్టి కోట్లాది రూపాయల భూములను లక్షల రూపాయలకే అమ్ముకునేలా చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏరాష్ట్రంలో లేని విధంగా మన హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములున్నాయనీ, వాటిని ప్రస్తుత సర్కారు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దావాలు వేయడానికి వీలు లేదనే నిబంధన ఎత్తేయాలని విన్నవించారు. అసైన్డ్ భూములను వారసులకు ఇచ్చేలా అవకాశం కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1970 కంటే ముందు నుంచి సాగుచేసుకుంటున్న నాన్‌ట్రైబల్స్‌కు పట్టాలివ్వాలని సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు గంగుల కమలాకర్ కోరారు.

**పోడురైతుల శాపనార్థాలతోనే గత ప్రభుత్వం కూలింది : పాల్వాయి హరీశ్‌బాబు**
పోడురైతుల శాపనార్థాలతోనే గత ప్రభుత్వం కూలిందని బీఆర్ఎస్ సభ్యులు పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. పోడు సాగుదారులపై అక్రమంగా పెట్టిన కేసులను ఈ ప్రభుత్వమైనా ఎత్తేయాలని డిమాండ్ చేశారు. తన నియోజకవర్గంలో కొండపల్లిలో 20 ఏండ్ల కింద 2000 ఎకరాలకు సంబంధించి పేదలకు అసైన్డ్ పట్టాలిచ్చారనీ, అవి ప్రభుత్వ భూములని గత ప్రభుత్వం రైతులను వేధించిందని విమర్శించారు. అక్కడ చెట్లు కూడా నాటించారని తెలిపారు.